ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు : 10



2లో

## వయోవృద్ధుల సంక్షేమం కోసం
# ప్రత్యేక చర్యలు



# రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

2లో

**కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి.**

రైతు కోసం పాదయాత్రగా రైతులతో కలిసి వీరమనాయని చెరువు మిని రిజర్వాయర్ వరకు పాదయాత్రగా వెళ్లిన మంత్రి. కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామంలో గ్రామైక్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఏ విధమైన రైతులకు అన్యాయం జరిగినా గ్రామైక్య సభ్యులపైన మరియు సంబంధిత అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోక తప్పదని మంత్రి అధికారులను హెచ్చరించారు.



# ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషమే నా లక్ష్యం

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో అలసత్వం వహిస్తే
# కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయడానికి, గ్రౌండింగ్ కాని ఇళ్లలో పనులు నవంబర్ 30 లోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు

2లో

# వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు

**మహబూబ్ నగర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ విజేందర్ బోయి తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆస్తిని వేరే పేర్లకు మార్చే విషయంలో వృద్ధులకు కలెక్టర్ హెచ్చరికలు చేశారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

వృద్ధులు తమ ఆస్తిని తమ పేర్ల మీదనే ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. తమ పిల్లలు లేదా బంధువులు పేరుకు ఆస్తిని మార్చించుకున్న తర్వాత వృద్ధులను నిర్లక్ష్యం చేసి, వారి ఆలనాపాలన పట్టించుకోని ఘటనలు జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా అనేకం ఉన్నాయని వెల్లడించారు. అలాగే త్వరలో మహబూబ్‌నగర్ పట్టణంలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వృద్ధాశ్రమ స్థాపనకు సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 22 మంది వయోవృద్ధులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి ఇందిర, జెడ్పీసీఈఓ వెంకట్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, ఉపాధ్యక్షుడు రాజసింహుడు, నస్కంటి నాగభూషణం, జడ్చర్ల ఫోరం అధ్యక్షుడు నయిముద్దీన్, నవాబుపేట అధ్యక్షుడు నర్సింహులు, జి. పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

## దళిత సామాజిక వర్గానికి న్యాయం చేయండి

**గండీడ్ నవంబర్19(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన చంద్ర శేఖర్ అనే అబ్బాయి బీసీ సామాజిక వర్గానికి చెందిన భవాని అనే అమ్మాయిని కులంతర ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది. దీనిని మనసులో పెట్టుకొని అమ్మాయి వాళ్ళ తండ్రి మరియు బంధువులు అబ్బాయి వాళ్ళ అన్న రాజశేఖర్ ను ఇంటి నుండి కిడ్నాప్ చేసి కార్ లో మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం ఎన్మన్ గండ్ల గ్రామ సరిహద్దులో గల అటవీ ప్రాంతంలో బైండింగ్ వైర్ తో కాళ్లు చేతులు బంధించి పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం జరిగింది. రాజశేఖర్ ను అతి కిరాతకంగా చంపిన 8 మంది వ్యక్తులను ఎన్కౌంటర్ చేయాలని ఈరోజు గండీడ్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేస్తున్నారు. స్థానిక మాజీ ఎంపీటీసీ చిట్లపల్లి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ముశ్రీఫ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, రంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కుందేటి కిష్టయ్య,సీనియర్ నాయకులు చిట్లపల్లి మల్కయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హాస్నాబాద్ వెంకటయ్య, డప్పు కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు హస్నబాద్ చంద్రయ్య, సీనియర్ సెంట్రింగ్ మేస్త్రి చెన్నప్ప,వేపూరి నర్సింలు, వేపూరి నర్సింలు (చింటు అన్న)చిన్నవార్వాల్ అంబేద్కర్ సంఘం నాయకులు కట్టెల శంకర్, కట్టెల దస్తయ్య, దొబ్బలి దస్తయ్య,రాజు, బోక్కి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే నా లక్ష్యం

**కల్వకుర్తి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి ):** ఆడబిడ్డ కళ్ళల్లో సంతోషం నింపడమే లక్ష్యంగా తనతో పాటు తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి చారగొండ మండలాలకు సంబంధించిన 66 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డ్ ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వం కి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి నిజమైన వారికి అందే విధంగా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీలతో పనిలేదని ఏ పార్టీ వారు ఉన్నా అర్హులుంటే పథకాలు అందజేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గృహ జ్యోతి కింద 200 యూనిట్ ఉచిత కరెంటు కోసం వెయ్యి కోట్లు ప్రతినెల డిస్కాంట్లకు చెల్లించడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్దిదారుల కు పక్క గృహాలు నిర్మించేందుకు కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల కోసం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని ప్రతినెల ప్రభుత్వం వాటికి రూ. 330 కోట్లు చెల్లించడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఇలానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ. జనార్ధన్ రెడ్డి, ఎమ్మార్వో ఇబ్రాహీం ,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్, కొండల్, సర్పంచులు దామోదర్ గౌడ్, లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

**కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి.** పేదరిక నిర్మూలన కోసం అనేక అపూర్వమైన పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ,భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి.గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని వీరమనాయని చెరువు మినీ రిజర్వాయర్ చెరువు వరకు రైతులతో కలిసి పాదయాత్రలో మంత్రి అనంతరం కాలువ పనులను ప్రారంభించి వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు రైతు పొలాలకు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం ఉన్న స్థల సమస్యను వెంటనే పరిష్కరించి పనులను త్వరగా ప్రారంభించాలని ఆర్డీవోకు మరియు విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.రైతు కోసం గ్రామాలభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల స్వరం విని రైతుల భవిష్యత్తు కోసం ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి అభివృద్ధి పథకాలు నెరవేరుస్తుందని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకదానికి ఒకటి నెరవేర్చుకుంటూ ప్రజల ముందుకు వస్తున్నామని అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ సూటి పోటీ మాటలకు ఉదాహరణగా గ్రామాలలో అభివృద్ధి నిదర్శనంగా ఇది. కార్యక్రమంలో ఆర్డిఓ బాన్సీ లాల్ ఎమ్మార్వో మాజీ సర్పంచ్ మేకల నాగరాజు మాజీ మండల అధ్యక్షులు నిరంజన్ రావు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**నాగర్ కర్నూల్ : నవంబర్ 19ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వెనుకబడిన మండలాల అధికారులపై కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ ఏఇలు,ఎంపీఓలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు గ్రౌండింగ్ పై జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పలువురు ఎంపీడీవోలపై ఆగ్రహం వ్యక్తం చేసి ముఖ్యంగా నిర్మాణ పనులలో వెనుకబడిన అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వివిధ



మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించి,మంజూరు చేసిన ఇళ్లలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి,ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయి వంటి వివరాలను మండలాలు గ్రామాల వారీగా అడిగి ెలుసుకున్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయడానికి,గ్రౌండింగ్ కాని ఇళ్లలో పనులు నవంబర్ 30 లోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు.పనుల పురోగతిపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి ఆన్లైన్లో నమోదు ప్రక్రియను వేగంగా నమోదు చేయాలని,నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేసి పూర్తి అయిన ఇండ్లకు ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన ఇండ్ల వివరాలు ఈ నెలలో ప్రారంభం కానున్న ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు జిల్లా పరిషత్ సీఈవో గోపాల్ నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి సంగప్ప, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్19 :నారాయణపేట జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నారు.మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా స్థానిక సంస్థ హాజరై స్ఫూర్తిదాయక అభిప్రాయంతో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....బాలల హక్కుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గా%శీ%గ్వర్,డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఎస్. డీ.సీ రాజేందర్ గౌడ్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డీ పీ ఆర్ వో ఎం.ఏ.రషీద్,ఇతర శాఖల జిల్లా అధికారులు, డిసిపివో కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వకర్త నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సిబ్బంది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహా చండీ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అడ్డాకుల. నవంబర్ 19 (ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి బుధవారం నిర్వహించిన చండీ యాగంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండయాగం దుర్గాదేవి అనుగ్రహాన్ని పొందేందుకు చేసే ఒక శక్తివంతమైన యజ్ఞమని, వివరించారు. ప్రజల సమస్త కోరికలను తీర్చాలని, ఎలాంటి అడ్డంకులు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి జరగాలని, రాజకీయంగా దినదినాభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్, డిసిసి కార్యదర్శి గంగుల విజయమోహన్ రెడ్డి, నాయకులు నాగార్జున రెడ్డి, రామన్ గౌడ్, కొటాల వేగనాథ్, హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## -త్వరలోనే అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ.. ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 19 (ప్రజాజ్యోతి) కేంద్రంలో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మించిన వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి బుధవారం పరిశీలించి పనులపురోగతిని పరిశీలించి పనుల నాణ్యత,నిర్మాణపై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి త్వరలో అర్హులైన పేద కుటుంబాలకు అందజేస్తామని అన్నారు. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ఎవ్వరూ కూడా ఇళ్ల విషయంలో అన్యాయానికి గురికాకుండా పూర్తిగా పారదర్శకంగా కేటాయింపు జరుగుతుందని నిర్మాణంలో ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే సవరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ అధికారులు,ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం : చిన్నంబావి ఎస్సై నాగరాజు

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని

## -ఒక సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసుల పనితీరుకు సమానం” అని ఎస్సై నాగరాజు

చిన్నంబావి మండలం నవంబర్ 19 (ప్రజాజ్యోతి) రిపోర్టర్ చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాలు అత్యంత కీలకమని చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై వివిధ గ్రామస్థులతో మాట్లాడారు.ఎస్సై నాగరాజు మాట్లాడుతూ “గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరాలను సులభంగా నియంత్రించవచ్చు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా



ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఒకవేళ నేరం జరిగినా, సీసీ కెమెరాల ద్వారా రికార్డు అయినా వాటి ఆధారంగా నిందితులను వెంటనే గుర్తించడం చాలా సులభం అవుతుంది” అని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రజలు సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా, రాత్రి పూట మహిళలు, చిన్నపిల్లలు భయపడకుండా తిరగగలిగే వాతావరణం ఏర్పడేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.విలేజ్ సేఫ్టీ సెక్యూరిటీ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రధాన రోడ్లు, రచ్చకట్ట, గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామ ప్రజలు ఎక్కువగా ఉన్న వద్ద సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలో జరిగే ప్రతి సంచలనం రికార్డవుతుందని చెప్పారు. “ఒక కెమెరా వెయ్యి మంది పోలీసుల పనితీరుకు సమానం” అని ఎస్సై నాగరాజు పేర్కొన్నారు.ఇప్పటికే పలు దొంగతనాలు, దాడులు, ఇతర కేసులను సీసీ కెమెరా ఆధారంగా ట్రేస్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. “మీ ఇంట్లో ఉన్న ఆస్తి భద్రంగా ఉందన్న నమ్మకం మీరు ఉంటే ఆ భద్రత గ్రామం? మండలం? తాలూకా?జిల్లాగా విస్తరిస్తుంది. గ్రామాలే దేశానికి వెన్నెముక” అని అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు, రైతు కమిటీ, విద్యావంతులు, ఉద్యోగస్తులు, కార్మికులు చందా రూపంలో నిధులు సమకూర్చి ముందుకు రావాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. చిన్నంబావి మండలంలోని 17 గ్రామపంచాయతీల ప్రజలను ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని ఎస్సై నాగరాజు పిలుపునిచ్చారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి డిమాండ్

మహబూబ్ నగర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు మాట్లాడారు. జిల్లాలో అనుమతి లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అనేక ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి పాఠశాలలపై ఏఐఎస్ఎఫ్ ఎంఈఓ, డిఈఓ లకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. పట్టణంలో అనుమతి లేని ప్లే స్కూళ్లు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయని అన్నారు. వీటి పై




వెంటనే చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై కొత్తగా ప్రారంభమయ్యే ఏ ప్రైవేట్ పాఠశాలైనా అనుమతులు తప్పనిసరిగా పొందాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, నోటీస్‌బోర్డులో ప్రదర్శించ కుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖ కార్యాల యాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముట్టడి స్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు శేఖర్, సుదర్శన్, వెంకటేష్ పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నిర్మూలన సమిష్టి బాధ్యత

**నారాయణపేటజిల్లాప్రతినిధిప్రజాజ్యోతి నవంబర్19** :నారాయణపేట జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరూ సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహా రహిత జిల్లాగా నారాయణపేటను మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మహిళాభివృద్ధి- శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా బాలల రక్షణ పట్ల, వారి విద్య,సంరక్షణ,ఎదుగుదల,జిల్లా ఆకృతిని ప్రతిబింబించేలా రూపొందించిన లోగోను కలెక్టర్ తన ఛాంబర్ లో బుధవారం ఆవిష్కరించారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను క్షేత్రస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్, శ్రీను,ఆర్డిఓ రామ్ చందర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్,ఫణి కుమార్, డీ పీ ఆర్ వో రషీద్, భగీరథ ఈ ఈ రంగా రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీధర్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, జిల్లా బాలల సంరక్షణ అధికారిని కరిష్మా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక...



**మాగనూర్, నవంబర్ 19( ప్రజా జ్యోతి)** అండర్ 14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు జడ్పీ హైస్కూల్ మాగనూర్ లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి సిద్ధార్థ ఎంపికైనట్లు హెడ్మాస్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 14 క్రికెట్ పోటీలు మక్తల్ లో నిర్వహించినట్లు తెలిపారు. డిసెంబర్ నెల భద్రాచలంలో నిర్వహిస్తున్న అండర్ 14 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి సిద్ధార్థ పాల్గొంటాడని తెలిపారు. విద్యార్థిని అభినందిస్తూ క్రికెట్ కిట్టు సొంత డబ్బులతో కొనిస్తారని మాట ఇచ్చారు. విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# ఏసీ గోదాం మంజూరు చేయాలంటూ మంత్రి గారికి వినతి

### సానుకూలంగా స్పందించినట్లు శ్రీకాంత్ రెడ్డి వెల్లడి

**చిన్నంబావి నవంబర్ 19 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ పిఏసిఎస్ కేంద్రంలో ఏసీ గోదాం ఏర్పాటు చేయవలసిందిగా వెల్లటూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం మంత్రి గారికి వినతిపత్రం సమర్పించారు.సహకార సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, కొప్పునూరు పిఏసిఎస్ కేంద్రం వనపర్తి జిల్లా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గా గుర్తించబడిన విషయాన్ని మంత్రి గారికి వివరించారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటు ద్వారా రైతులు పండించే పంటలకు తాము స్వయంగా ధర నిర్ణయించుకునే అవకాశం, అలాగే సంఘం ద్వారా వివిధ సదుపాయాలు పొందే అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మండలంలో ఏసీ గోదాం ఏర్పాటు అత్యవసరమని, మార్కెట్‌లో ధరలు తగ్గిన సమయంలో రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి ఇది కీలకంగా ఉపయోగపడుతుందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం దళారుల ప్రభావంతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఏసీ గోదాం రక్షణ కలిగిస్తుందని, మార్కెట్




ధరలు పెరిగినప్పుడు రైతులు లాభదాయకంగా తమ పంటను విక్రయించగలరని తెలిపారు.అదేవిధంగా, ఏసీ గోదాం ద్వారా రైతు సహకార సంఘానికి ఆదాయంలో వృద్ధి జరగడంతో పాటు, స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని చెప్పారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యత్వం ద్వారా రైతులు సమిష్టిగా వ్యవసాయ కార్యకలాపాలను బలోపేతం చేసుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని స్పందించినట్లు శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు.

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్19**:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి పేరిట "ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సహాచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని అన్నారు.18 సం లు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రతి గ్రామంలోని మహిళలకు చీరల పంపిణీ జరగాలన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో అందరూ ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు.అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడుతూ...ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామని తెలిపారు.




ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా మహిళలనే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు అందజేయడం జరిగిందన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని, దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని చెప్పారు.రూ.554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించామని, అలాగే మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేశాం అన్నారు. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేశాం అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, అలాగే మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.వీసీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు.జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను, డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, అన్ని మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు



## మహబూబ్ నగర్ డిపోలో వైన్‌షాప్ రీ-లాటరీ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జెట్టం శ్రీను ఎంపిక

**మహబూబ్ నగర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో (ఎం బీ ఎన్ 016) వైన్‌షాప్‌కు రీ–లాటరీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 28 మంది అభ్యర్థులు లాటరీలో పాల్గొనగా, ఈ లాటరీలో 22 నెంబర్ గల అభ్యర్థి జెట్టం శ్రీను ఎంపికయ్యారు. జిల్లా ఎక్సైజ్ అధికారి సుధాకర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

## గచ్చుబావి అభివృద్ధికై...

### మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజులమధు రూ.50వేలు వితరణ



**కల్వకుర్తి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని ఎంతో పురాతనమైన గచ్చుబావి శిథిలావస్థలో ఉన్నది. దాని అభివృద్ధి కోసం కల్వకుర్తి పట్టణ యువకులు నడుం బిగించారు నిత్యం కొంత సమయం గచ్చిబౌలి అభివృద్ధి కోసం కేటాయిస్తున్నారు. స్థానిక యువత పెద్ద ఎత్తున తరలివచ్చి నిత్యం శ్రమదానం చేస్తున్నారు. కల్వకుర్తి పట్టణ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజులమధు దంపతులు బుధవారం గచ్చుబావి అభివృద్ధి కోసం రూ.50 వేలు గచ్చుబావి అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అభివృద్ధి పని చాలా వేగవంతంగా జరుగుతుంది పెద్ద ఎత్తున యువతీ యువకులు ప్రతిరోజు తరలివస్తున్నారు. గచ్చిబావి మరియు శివాలయం అభివృద్ధిలో కల్వకుర్తి ప్రాంత ప్రజలు పాలుపంచుకోవాలని ఈ ప్రాంతంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిత్యం శ్రమదానం చేస్తున్న యువతీ యువకులు పాల్గొన్నారు.

# లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం ప్రారంభం

### అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం

**మహబూబ్ నగర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నేడు అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారంతో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మండలాలు, నగరపాలక సంస్థ మున్సిపాలిటీలలో మొత్తం 22 లొకేషన్లలో నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు మండల విద్యా శాఖ అధికారులు పూర్తి చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

**లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం లక్ష్యాలను వివరించిన కలెక్టర్**

బాలలకు హక్కులు ఉన్నాయని, వారి అభిప్రాయాలు, ఎదురయ్యే సమస్యలను వినడం ద్వారా క్రోడీకరించి, విశ్లేషణ చేసి సంబంధిత శాఖలైన మహిళా శిశు సంక్షేమ, పోలీస్, వైద్య ఆరోగ్య, విద్యా, పంచాయతీ తదితర విభాగాల సమన్వయంతో పరిష్కరించనున్నట్లు తెలిపారు. బాలల హక్కుల రక్షణ, వేధింపుల నివారణ, సమగ్ర అభివృద్ధే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

జిల్లాలోని 17 మండలాలు, మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ, మూడు మున్సిపాలిటీలతో కలిపి మొత్తం 22 చోట్ల




ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి మండలం, మున్సిపాలిటీల్లో, నగరపాలక సంస్థలో మూడు చోట్ల కార్యక్రమం చేపడతారని చెప్పారు. 12 15 ఏళ్ల వయస్సు గల బాలురు 15 మందితో ఒక గ్రూప్, బాలికలు 15 మందితో ఒక గ్రూప్, 16 18 ఏళ్ల బాలురు 15 మంది, బాలికలు 15 మందిఇలా మొత్తం నాలుగు గ్రూపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రూప్‌కి ముగ్గురు టీచర్లు సంధానకర్తలుగా వ్యవహరిస్తారని, పంచాయతీ కార్యదర్శులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తారని, కార్యక్రమం ముగింపు సమయంలో ఎం.పి.డీ.ఓ., తహశీల్దార్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

గ్రూపుల్లో బడిలో లేని పిల్లలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, అనాథలు, వలస పిల్లలు సహా అన్ని వర్గాల పిల్లలను చేర్చాలని సూచించారు. సంధానకర్తలు స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమం ఉద్దేశం వివరించి ప్రశ్నల రూపంలో అభిప్రాయాలు, సూచనలు, సమస్యలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో మహిళా శిశు సంక్షేమ, విద్యా, పంచాయతీ శాఖలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమం ఒక ఈవెంట్ కాకుండా ఒక దృక్పథం అని పేర్కొన్న కలెక్టర్, పిల్లల అభిప్రాయాలు విలువైనవని, వారి అనుభవాలు సమాజానికి మార్గదర్శకాలని అన్నారు. కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బందికి ముందుగానే శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయాలు, ఎం.పి.డీ.ఓ. కార్యాలయాల్లో సజెషన్ బాక్స్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలు ఈరోజు తమ సూచనలు, సలహాలు, సమస్యలను అందులో వేయవచ్చు. అదనంగా, హెల్ప్‌లైన్ మరియు వాట్సాప్ నంబర్ 9154784095 ద్వారా కూడా తమ అభిప్రాయాలను పంపవచ్చని తెలిపారు.

# కొప్పునూర్ ఎస్సీ హాస్టల్లో ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నుంచి వచ్చిన సామాగ్రిని పంపిణీ చేస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి నవంబర్ 19 (ప్రజా జ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,వనపర్తి జిల్లా నుంచి వచ్చిన సామాగ్రి నెహ్రూ జన్మదినం నుంచి ఇందిరా జన్మదినం వరకు విద్యార్థులకు నిరంతరం పంపిణీ చేయడం జరుగుతుంది.నేటితో నూరుశాతం విద్యార్థుల పంపిణీ పూర్తి అయ్యింది.ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ– ఎస్సీ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన స్టీల్ ప్లేట్స్,గ్లాసెస్,కటోరాలు,రెండు జతల బూట్లు,కార్పెట్స్,బెడ్ షీట్స్ నెహ్రూ జయంతి నుంచి ఈరోజు ఇందిరా జయంతి వరకు నిరంతరం పంపిణీ చేసి నూటికి నూరు శాతం అందరికి పంపిణీ చేయడం జరిగింది.సకాలంలో పంపిణీ చేసిన సంబందించిన డిపార్ట్మెంట్ కి కృతజ్ఞతలు అన్నారు.అదేవిధంగా ఈరోజు మన దేశ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఆమె 1917 నవంబర్ 19 రోజు అలహాబాద్ లో జన్మించారు.తన స్వయం కృషితో అంచెలంచలుగా ఎదిగి,చరిత్రలో బలమైన నాయకురాలిగా ఎదిగారు.నాలుగు పర్యాయాలు ప్రధానిగా పనిచేసి ఎక్కువకాలం పనిచేసిన రెండవ ప్రధానిగా నిలిచారు.ఆమె కేవలం రాజకీయ వెత్తయే కాదు.రాజనీతిజ్ఞురాలు కూడా.ఉక్కు మహిళగా పేరొందారు.ఆమె అసలు పేరు ఇందిరా ప్రియదర్శిని.పిరోజ్ గాంధీనీ వివాహం చేసుకున్నాక ఇందిరా గాంధీ అయ్యారు.ఆమె బాల్యం నుంచే స్వాతంత్ర పోరాట ప్రభావం తో పెరిగి,చిన్నతనంలోనే పిల్లలతో కలిసి “వానర సేన”ను ఏర్పాటు చేసి,స్వాతంత్ర ఉద్యమానికి సహకరించారు. 1971 పాక్ తో జరిగిన యుద్ధం ఆమె గుండె బలానికి,నాయకత్వ పటిమకు నిదర్శనం.ఎన్నో సవాళ్లు ఎదురైనా దృఢ సంకల్పం తో నిర్ణయాలు తీసుకొని అమలపరిస్తే విజయాలు సాధించవచ్చని ఆమె ఆనాడే నిరూపించారు.ఆపరేషన్ బ్లూ స్టార్ తరువాత 1984 అక్టోబర్ 31 రోజు న్యూ ఢిల్లీ లో ఆమె నమ్మి,పెట్టుకున్న దేశ ద్రోహులైన అంగరక్షకుల చేత హత్యకు గురయ్యారు.ఆమె తన హయాంలో దేశంలో చేపట్టిన వివిధ సంస్కరనలను విప్లవాత్మక నిర్ణయాలు దేశాభివృద్ధిలో ఆదర్శంగా నిలిచాయి.ఆనాడు ఇందిర అంటే ఇండియా.ఇండియా అంటే ఇందిర అనేవారు.దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన అత్యంత శక్తి వంతురాలు శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు అన్నారు.ఈ కార్యక్రమం లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు,విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు పాల్గొన్నారు.



## ఎస్సై ఏ. నాగరాజును ఘన సన్మానంతో పలకరించిన శ్రీశైలం 98 జీఓ నిర్వాసితులు

**చిన్నంబావి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలానికి ఇటీవలే నూతన ఎస్సైగా నియమితులైన ఏ. నాగరాజును శ్రీశైలం 98 జీఓ నిర్వాసితులు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు. కొత్త పదవిలో ప్రజలకు మరింత సేవలు అందించాలని, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సై నాగరాజు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మండల శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.సన్మాన కార్యక్రమంలో శ్రీశైలం నిర్వాసితుల ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు పెబ్బేటి నారాయణరెడ్డి, ఎస్. శ్రీనివాసులు, వెంకటంపల్లి నరసింహ, విష్ణు సాగర్, షబీర్ అలీ, రాజు శెట్టి, మద్దిలేటి, శివకృష్ణ పాల్గొన్నారు.

## రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్అసోసియేషన్ అధ్యక్షుడిగా పబ్బ మహేష్ గౌడ్



**కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజాజ్యోతి.** పట్టణ వెంకటేశ్వర టాకీస్ ఆవరణలో సినీ నటుడు హీరో రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సినీ నటుడు రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకాగ్రీవంగా ఎన్నికైన పబ్బా మహేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా కాశీరాం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రెబల్ స్టార్ ఫ్యాన్స్ మెంటే శివ కృష్ణ యాదవ్,పులి భరత్,రెబల్ రమేష్, రాజు నాయుడు, నయుంపాషా, జెట్టి శివ, అంజి, శివ నాయుడు, కార్తీక్ నాయుడు, సాయి, పాల్గొన్నారు.

## ఉచిత రక్తదాన శిబిరం



కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజాజ్యోతి కల్వకోలు గ్రామంలో ఉచిత వైద్య శిబిరము ఆ స్టార్ ప్రైమ్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యం సహకారముతో ఫ్రీ మెడికల్ క్యాంపు బుధవారం రోజు కల్వ కోల్ గ్రామంలో నిర్వహించారు.ఆవోపా కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు సోమిశెట్టి ప్రేమ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుతోట సుదర్శన్ ఆకుతోట శేషయ్య రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ రాము వేణుమూర్తి ప్రదీప్ సందీప్ రాజు కల్వకోలు గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటస్వామి రిటైర్డ్ టీచర్ ధర్మారెడ్డి, ఆస్ట్రో ప్రైమ్ హాస్పిటల్ డిప్యూటీ మేనేజర్ పవన్ కుమార్ డాక్టర్ శిరీష మేడం మరియు డాక్టర్ పవన్ కుమార్ తదితర డాక్టర్ల బృందము మరియు ఉచిత రక్తదానం శిబిరంలో 13 మంది రక్తదానం చికిత్స కొరకు దాదాపు 200 మంది శిబిరంలో ఈసీ స్కానింగ్ బ్లడ్ షుగర్ టెస్ట్ హెచ్ వన్ బి మరియు జర్నల్ ఫిజీషియన్ మరియు గైనకాలజిస్ట్ వారు స్త్రీలకు వ్యాధుల గురించి ప్రజలు ఉన్నారు.

# ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

### బ్రిటిష్ పరిపాలనను తరిమికొట్టి భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం పాత్ర పోషించి సింగల్ విండో సొసైటీ మాజీ డైరెక్టర్ పొద్దుర్ హుధూర్ శ్రీను.





**కొల్లాపూర్ నవంబరు 19 ప్రజా జ్యోతి.** ,1828 ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి.1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. కొల్లాపూర్ మండలం మొల చింతలపల్లి గ్రామంలో ఆయన నివాసంలో ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.

భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కి రాణీగా ప్రసిద్ధికెక్కినది 1857 లో భారత దేశ తిరుగుబాటుదార్లలో ముఖ్యమైన వాళ్ళలోఈమె ఒకరు భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలన ను అడ్డుకున్న ఝాన్సీ లక్ష్మీబాయి భారతదేశం జోన్ ఆఫ్ ఆర్క్ గా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప ఝాన్సీ లక్ష్మీబాయి గుర్తింపు ఆమె అసలు పేరు మణికర్ణిక 1828వ సంవత్సరం నవంబరు నెల 19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్వాడీ వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. డీ.బీ పరాస్నిస్ అనే చరిత్రకారుడు రాణీ నవంబర్ 19,1835 వ సంవత్సరంలో జన్మించినట్లు ఆమె జీవిత చరిత్రలో పేర్కొన్నాడు కానీ దీనికి వేరే చారిత్రక ఆధారాలు లేకపోవడం వలన 1828 అన్ని చోట్లా ఆమోదింపబడుతున్నది దీనికి ఆధారం 1854లో జాన్ లాంగ్ అనే ఆంగ్లేయుడు రాణిని కలవడానికి వెళ్ళినపుడు ఆమె తరుపు గుమస్తా ఆయనకు రాణీ 26 ఏళ్ళ స్త్రీ అని చెప్పడం.ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే, భాగీరథీబాయిలు వీళ్ళది సాంప్రదాయ యాదవ్ కుటుంబం ఆమె తల్లి చాలా తెలివైనదీ ఆధ్యాత్మిక ధోరణి మెండుగా కలది.పేరు మణికర్ణిక కాగా ఆమె ను ముద్దుగా మను అని పిలుచుకునేవారు మను నాలుగేళ్ళ ప్రాయంలో ఉండగానే ఆమె తల్లి కన్ను మూసింది దాంతో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది.ఝాన్సీ లక్ష్మీబాయి నేపథ్యం వివాహం ఆక్రమణ గొప్ప తిరుగుబాటు1857 స్వాతంత్ర్య పోరాటం మొదలయ్యింది.

# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

**చిన్నంబావి నవంబర్ 19 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామంలోకార్తీక మాసం సందర్భంగా వెల్లటూర్ గ్రామ శివాలయంలో నిర్వహించిన వనభోజనాలు గ్రామంలో ఐక్యత, స్నేహభావాలను మరింతగా పెంపొందించాయని గ్రామ పెద్దలు టాకా రెడ్డి తెలిపారు. కుల, వర్గ భేదాలకు అతీతంగా గ్రామస్థులు ఒకే చోట చేరి సామూహికంగా భోజనం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు.వనభోజనాల కార్యక్రమాన్ని సుజాతమ్మ%-%టాకా రెడ్డి దంపతులు ముందుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని వివిధ వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వనభోజనాల్లో పెద్దలు, రైతులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం పలకరించుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెల్లటూర్ సింగిల్ విండో డైరెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి సామూహిక కార్యక్రమాలు



గ్రామస్తుల మధ్య అప్యాయం, ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి గ్రామం మరింత అభివృద్ధి దిశగా సాగడానికి ఇలాంటి వనభోజనాలు దోహదపడతాయని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.గ్రామ ప్రజల అందరి సహకారంతో కార్యక్రమం గ్రామంలో విజయవంతంగా ముగిసింది.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి:కోస్గి సీఐ సైదులు

## నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్సై విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్19** :నారాయణ పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దూర్ ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య,మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లతో కోస్గి ఇన్స్పెక్టర్ సైదులు అందరూ కలిసి మద్దూర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన ప్రదేశాల్లో సరైన బారికేడింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా కోస్గి సీఐ సైదులు మాట్లాడుతూ...ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించే వాహనదారులపై స్పాట్ చలాన్లు విధించినట్లు తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రతను కాపాడేందుకు ట్రాఫిక్ నియమాలను



తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనీ సిఐ తెలిపారు.



## పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండ

**జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు**

**కల్వకుర్తి,నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** పేదింటి ఆడబిడ్డ లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదగా జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు, రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**కల్వకుర్తి నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహబూబ్నగర్ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, ఆమనగల్ వారి సౌజన్యంతో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కంటి శుక్లాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రామ్ రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించి పేదవారికి కంటిచూపు సమస్య నుండి తమ వంతుగా లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుండి సేవలు అందించిందని, మున్ముందు లయన్స్ క్లబ్ ద్వారా మరెన్నో వైద్య శిబిరాలను నిర్వహించి పేదవారికి వైద్యాన్ని చేరువ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుర్లపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, జిల్లా ఆప్తామిక్ ఆఫీసర్స్ బావండ్ల వెంకటేష్, వీరమల్లా వెంకటస్వామి, లయన్ క్లబ్ సభ్యులు కిషన్, మేకల శ్రీనివాసులు, దారమోని గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను కాటికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి.** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కాటికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయబద్ధంగా, చట్టబద్దంగా,రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులను రాష్ట్ర ముఖ్యమంత్రికీ అవగాహనలేమి వలన బీసీలను బొచ్చ పట్టుకొని రోడ్డుకీడ్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కొల్లాపూర్ మండల పరిషత్ ఆఫీస్ భవనం ఆపోజిట్ టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం భవనంలో బుధవారం ఫ్రంట్ మీడియాతో మాట్లాడు తున్న బిసి చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్.బీసీల పెరు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కి బీసీల పేరుతో డ్రామా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం బీసీలు హిందు బీసీలు అంటూ జనగణన చేసి హిందు బీసీ లను విభజించి పాలించి వారిలో వారినే కొట్టుకునేటట్లు చేసి అసెంబ్లీ లో బీసీ బిల్లు అంటూ అన్ని పార్టీలతో నేను బిల్లును పాస్ ేశానని చెప్పుకుంటూ.డెడికేషన్ కమిషన్ ను ప్రజల ముందు ఉంచకుండా గవర్నర్ బీసీ బిల్లు ఆమోదముద్ర లభించకముందే, రాష్ట్రపతి బీసీ బిల్లు ను పాస్ చేయకముందే.బీసీలకు



42% రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఎన్నికలకు రాష్ట్ర ప్రజలను సిద్ధం చేసి.మళ్ళీ బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ బిసి లోసగులను అడ్డం పెట్టి మీ రెడ్డి జాగృతి వ్యక్తుల ద్వారా హై కోర్ట్ లో పిటిషన్ వేయించి ఎలాగైనా ఈ హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తుందని తెలిసి మళ్ళీ బీసీ సంఘాలను మభ్యపెట్టడానికి చేసిన కుట్ర మళ్లీ గ్రామాలలో స్థానిక ఎన్నికల్లో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్తున్నట్టు నటిస్తూ అక్కడ స్పెషల్ లివ్ పిటిషన్ పేరిట కేసు ఫైల్ చేసి అక్కడి తీర్పు కూడా వ్యతిరేకంగా వస్తే దాన్ని చూయించి.మా ప్రయత్నం మేము చేస్తున్నాం దీనికి కారణం బీజేపీ అంటూ కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణ చేసి చేతులు దులుపుకోవొచ్చు అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం. లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో బీసీలే మిమ్ములను మీ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అన్నది గుర్తుంచుకోండి. రాష్ట్రంలో బీసీలను నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రోబోయే స్థానిక ఎన్నికల్లో బొందపెట్టాలని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సోమ భాస్కర్ గౌడ్ బీసీలకు పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో బీసీలనంత ఏకతాటిగా చేసి బీసీల రాజ్యాధికారం గా ఎదిగి తెలంగాణ భవిష్యత్ ముఖ్యమంత్రి బీసీలనే చేస్తామన్న బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ బీసీ హక్కులను కాపాడుకుందాం గ్రామాలలో జరగబోయే స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బీసీలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరుణాకర్ యాదవ్ కురుమూర్తి నాయుడు రమేష్ వారితో పాటు ఉన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జయప్రదం చేద్దాం

**కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి.**ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21 శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించుకునేందుకు నియోజకవర్గంలోని తెనుగొల్ల సాంప్రదాయ మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని బుధవారం రాజా ప్యాలెస్ ఆవరణలో డాక్టర్ పగిడాల శ్రీనివాసులు మత్స్యకారుల జెండా ఊపి ప్రచార రతాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మంత్రి పశుసంవర్ధక శాఖ మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఎంపీ ఈటెల రాజేందర్ డాక్టర్ పగిడాల శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సుధాకర్ రావు బిత్తిరి సత్తి పెబ్బేటి కృష్ణయ్య వివిధ పార్టీల నాయకులు మత్స్యకారుల జిల్లా రాష్ట్ర పలువురు నాయకులు పాల్గొంటున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రజానీకానికి సముద్రంలో నదులలో చెరువులలో రిజర్వాయర్లోప్రమాదాల కోర్చి చేపల వేట కొనసాగిస్తూ చేపలు పట్టి సమస్త ప్రజానీకానికి ఆరోగ్యరీత్యా పౌష్టిక ఆహారాన్ని అందివ్వడంలో మత్స్యకారులు పనిచేస్తున్నారు మా సమస్యలను పరిష్కరించేందుకు తెనుగొల్లు సాంప్రదాయ మత్స్యకారులకు ఏ గ్రూప్ సర్టిఫికెట్



అందించేందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రజా నాయకులు అండగా నిలవాలన్నారు నియోజకవర్గంలోని తెలుగు సాంప్రదాయ మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మత్స్యశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భయ్యా వెంకటస్వామి తెనుగుల్ల రాష్ట్ర నాయకులు పెబ్బేటి కృష్ణయ్య మండల అధ్యక్షులు గడ్డి గోపుల ఎల్లయ్య సొప్పరి వెంకటస్వామి గుర్రపు శ్రీనివాసులు గట్టు ఆంజనేయులు ఆంజనేయులు బయ్య రాములు దర్గేషు బాల నారాయణ శివ మంతయ్య ఆంజనేయులు నాగరాజు శివ ప్రసాద్ రంగస్వామి విద్య శ్రీను మధు రేనయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**దామరగిద్ద నవంబర్ 19(ప్రజాజ్యోతి):**దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ యజమాని డ్రైవర్ లపై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అరుణ్ తెలిపారు. టిప్పర్ డ్రైవర్ సవారి అశోక్ తండ్రి రాములు శేర్నపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి శేర్నపల్లి నుండి మొగల్మడకకు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లోకుర్తి వద్ద దామరగిద్ద పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ సవారి అశోక్ ఓనర్ ఎమ్ శివకుమార్ గౌడ్ జాజాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్ఐ తెలిపారు.

## రైస్ మిల్లుకు తాళం వేసిన ఎమ్మార్వో

మాగనూర్, నవంబర్19(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని వర్కూర్ గ్రామ సమీపంలో ఉన్న ఎంఎస్ఆర్ రైస్ మిల్ కు బుధవారం మాగనూర్ ఎమ్మార్వో సురేష్ కుమార్ తాళం వేశారు.మిల్లు వే బ్రిడ్జ్ లో అవకతవకలు ఉన్నాయని దీంతో రైతులకు తీరం నష్టం జరుగుతుందని, రైతులు జిల్లా సివిల్ సప్లై డిఎం సైదులు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాలతో తనిఖీ చేసినట్లు తెలిపారు.ఆ మిల్లుకు కేటాయించిన క్వాంటిటీ పూర్తి కావడంతో మిల్లుకు తాళం



వేసినట్టు తెలిపారు.తూనికల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టిన తర్వాతనే మళ్లీ వడ్లు కొనుగోలు చేయాలని సూచించారు.రైతులను మోసం చేస్తే మిల్లు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడిని ఖండించిన ఎన్జీవో సంస్థలు

**అడవులను కాపాడే ఫారెస్ట్ అధికారులకే రక్షణ కరువు**

**గొడ్డలి వేట్లకు అంతరించి పోతున్న అడవి తల్లి**

**కబ్జాలకు గురైన నల్లమల దిల్దర్ తిప్ప**

**అడవులను నరుక్కుంటూ వెళ్తే ఆక్సిజన్ కనుమరుగు**

**ఫారెస్ట్ అధికారుకు ప్రమాద బీమా ఇవ్వాలి**

**ఎన్జీవో సంస్థ అధికారులు ఫారెస్ట్ అధికారులు 2000 మొక్కలు**



**కొల్లాపూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి.**
ముక్కుడుగుండం గ్రామ శివారులో ఫారెస్ట్ సెక్షన్ బీట్ ఆఫీసర్ల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ 8 ఎన్జీవో సభ్యుల బృందం బుధవారం దుర్ఘటన జరిగిన స్థలానికి వెళ్లి పోడుచేసిన అటవీ భూమిలో తిరిగి చెట్లు నాటుతున్న ఫారెస్ట్ అధికారులను కలిసి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా వివిధ ఎన్జీవో స్థల ప్రతినిధులు మాట్లాడుతూ, సహజంగా ఏర్పడిన ప్రకృతి అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని, అడవులపై గొడ్డలి వేట్లను వెంటనే ఆపకపోతే రాబోయే తరాలకు, ఇతర జీవులకు, జీవవైవిధ్యానికి మనుగడ ఉండదని, తక్షణమే రాష్ట్ర అటవీ అధికారులు స్పందించి దాడి జరిగిన ప్రదేశాన్ని పరిశీలించాలని, అలాగే కిందిస్థాయి ఫారెస్ట్ సిబ్బందిపై జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం తగిన సెక్షన్ల కింద అక్రమ పోడు చేసి, అడవిని కాపాడే విధులు నిర్వర్తిస్తూ అడ్డొచ్చిన అధికారులపై చేసిన భౌతిక దాడుల బాధ్యులపై కేసులను నమోదు చేయాలని వాళ్ల స్టేట్ ఫారెస్ట్ అధికారులను కోరారు. అలాగే వెంటనే ఫారెస్ట్ ఎఫ్ ఆర్ వో లకు ,బీట్ ఆఫీసర్లకు వెపన్స్ను ప్రభుత్వం అందజేయాలని వాళ్ల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని, 33 బీట్ ఆఫీసర్లు ఉండాల్సిన స్థానంలో కేవలం 10 మంది బీట్ ఆఫీసర్లు మాత్రమే విధుల్లో ఉన్నారని, తక్షణమే ప్రభుత్వం కొల్లాపూర్ రేంజ్ పరిధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లను ఇతర ఫారెస్ట్ సిబ్బందిని వెంటనే నియమించాలని వాళ్ల ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కుటుంబాన్ని సహితం పక్కనపెట్టి గొడ్డలి వేట్లకు కబ్జాకు గురైన దిల్దారు తిప్ప అడవి ప్రాంతంలో బుధవారం ఎఫ్డిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాదాపు 2000 మొక్కలను అధికారులు ఎన్జీవో సంస్థల సభ్యులు కలిసి రీప్లాంటేషన్ చేశారు.దిల్దార్ తిప్ప అడవిలో ఎకరా చెట్లను నరికితే 25 వేల ఒప్పందం.అలాగే కొల్లాపూర్ మండలం రేంజ్ పరిధిలోని ముక్కిడిగుండం మొలచింతలపల్లి పరిసర ప్రాంతం ఉన్న కమిలికుంట ,దిల్దార్ తిప్పా ప్రాంతాల్లో అక్రమంగా కొందరు దళారులు రాజకీయ వ్యక్తుల పలుకుబడులతో అడవి చెట్లను నరకడానికి ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున లేబర్ తో ఒప్పందం కుదుర్చుకొని అడవిని నరికించి అడవి భూమిని చదును చేసి తిరిగి అదే భూమిని ఎకరాకు 3 లక్షల రూపాయల కు అమ్ముతూ అడవి పై వ్యాపారాలు చేస్తున్నారు. ఇట్టి అక్రమాలను అడ్డుకోవడానికి వెళ్ళిన కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారులపై రాజకీయ దళారులు దాడులను చేస్తున్నారు. ఫారెస్ట్ వాళ్ళని భయభ్రాంతులకు గురి చేస్తూ రాజకీయ బినామీలను ఉంచి మాకు రాజకీయ పలుకుబడులు ఉన్నాయి అంటూ ప్రజలకు చెప్పి వాళ్లను మభ్యపెడుతూ త్వరలో మీకు పట్టాలను చేయిస్తామని నమ్మబల్కుతూ వారి నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి ? మంత్రికి మచ్చ తెచ్చే విధంగా ముక్కిడిగుండం మొలచింతలపల్లి అధికారపాటి చెందిన కొందరు నాయకులు వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపణలు ఉన్నాయి? దేశంలో నూటికి 70 శాతం పైగా పేదలకు భూములు లేవు ఇలాగే అడవులను నరుక్కుంటూ వెళ్తే అడవులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందని వాళ్లు తెలిపారు. తాజా ఎమ్మెల్యేల మంత్రుల పేర్లు చెప్పుకొని అడవులలో భూముల వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై నిగా ఉంచి తగిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని వాళ్లు ప్రభుత్వా కోరారు.ఫారెస్ట్ అధికారులకు రక్షణ కరువు?ఫారెస్ట్ అధికారులకు రక్షణ రోజురోజుకు కరువు అవుతుందని ఎన్జీవో సంస్థల సభ్యులు అన్నారు. అడవిలో విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ అధికారులపై పోడు కబ్జాదారులు చేస్తున్న దాడులను ఎన్జీవో సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ, ఫారెస్ట్ అధికారులకు ప్రభుత్వం తక్షణమే వెపన్స్ను అందజేయాలని వాళ్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోలీస్ ప్రొటెక్షన్ కూడా వారికి కల్పించాలని,అలాగే ప్రమాదం జరిగి ఫారెస్ట్ అధికారులు ఎవరైనా మరణిస్తే వాళ్లకు ప్రమాద బీమాను ఏర్పాటు చేయాలని వాళ్లు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కుటుంబాలను సహితం పక్కనపెట్టి కబ్జాకు గురైన నల్లమల్ల అడవి దిల్దార్ తిప్ప ప్రాంతంలో తిరిగి రీ ప్లాంటేషన్ మొక్కలను నాటారని అందుకు డీఎఫ్ఓ ఎఫ్డిఓ ఫారెస్ట్ అధికారులను సిబ్బందిని ఎన్జీవో సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సిబ్బంది కొరత విషయాన్ని రాష్ట్ర ఫారెస్ట్ ఉన్నతాధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్తామని వాళ్ళు తెలిపారు.అడవి శాఖ మంత్రులు అంతరిస్తున్న అడవిని కాపాడండి! ఎన్జీవో సంస్థల సభ్యులు రోజురోజుకు గొడ్డలి వేట్లకు అంతరించిపోతున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అడవులను కాపాడాల్సిన బాధ్యత అడవి శాఖలకు చెందిన మంత్రుల పై ఉందని, అలాగే అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఒక ఫారెస్ట్ అధికారులే అడవులను రక్షించే దిశగా విధి నిర్వహణలు చేస్తున్నారని వారికి రక్షణగా ప్రభుత్వాలు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లు తోడుండాలని, ప్రభుత్వం మద్దతు ఫారెస్ట్ వాళ్లపై ఉంటే పూర్తి స్థాయిలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తారని ఎన్జీవో సంస్థల సభ్యులు అన్నారు.

ఈ సందర్భంగా కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారుల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన సమిష్టి స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు) కొన్ని తీర్మానాలను చేసి రాష్ట్ర అటవీ ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి సిఫార్సుశారు.

**ఫారెస్ట్ రక్షణకై స్వచ్ఛంద సంస్థల తీర్మానాలు**

కీలక డిమాండ్లు :1. నేతల పర్యవేక్షణ: అటవీ దాడులు జరిగినపుడు పీసీసీఎఫ్, అటవీశాఖ మంత్రులు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేసి, అటవీ సిబ్బందికి ధైర్యాన్ని, భరోసాను ఇవ్వాలి. 2. ఆయుధాల మంజూరు: మిలిటరీ, పోలీసు కానిస్టేబుల్కు ఇచ్చినట్లుగా కనీసం ఎఫ్ ఆర్ వో (రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్) స్థాయికి తగ్గకుండా ఆయుధాలు ఇవ్వాలి. 3. ప్రత్యేక రక్షణ సంస్థ: అడవులకు, అటవీ సంపదకు భయం ఉండేలా (రైల్వే ఆస్తికి ఉన్నట్లు) ఒక స్పెషల్ ప్రొటెక్షన్ ఎంటిటీని తీసుకురావాలి. 4. బీమా సౌకర్యం: ప్రతి ఫారెస్ట్ ఉద్యోగికి (పోలీస్, మిలిటరీ వాళ్లకు ఉన్నట్లు) కోటి రూపాయల భీమా సౌకర్యం కల్పించాలి. 5. అధికారులకు స్వేచ్ఛ: అటవీ అధికారుల విధులకు ఆటంకం, రాజకీయ జోక్యం లేకుండా వారు స్వేచ్ఛగా అడవులను కాపాడేలా ఉండాలి. 6. దాడులపై చర్యలు: అటవీ సిబ్బందిపై జరిగిన దాడులను ప్రభుత్వం సీరియస్గా తీసుకోవాలి, దీనిపై సంఘాలు సంఘీభావం తెలపాలి. 7. ఆదివాసేతరులకు హక్కులు రద్దు: ఆదివాసేతరులకు ఫారెస్ట్ భూములపై ఎలాంటి హక్కులు లేకుండా చట్టాలను మార్చుకోవాలి. 8. ప్రాథమిక విధిగా రక్షణ: ప్రతి భారతీయుడు ఆర్టికల్ 51 ఎ/జిని అనుసరించి అడవులను జాతీయ ఆస్తిగా భావించి రక్షించుకోవాలి. 9. ఉద్యోగాల భర్తీ: అటవీ శాఖలో ఖాళీగా ఉన్న 60 శాతం ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. 10. కొల్లాపూర్ రేంజ్: కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్కు తక్షణమే రెగ్యులర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ను నియమించాలి, అదనపు సిబ్బందిని భర్తీ చేయాలి. 11. యాంటీ ఎన్క్రోచ్మెంట్ ఫోర్స్: కొల్లాపూర్ అటవీ క్షేత్రంలో అడవి ఆక్రమణకు గురికాకుండా "యాంటీ ఎన్క్రోచ్మెంట్ ఫోర్స్ (ఏ.ఇ.ఎఫ్)" ను వెంటనే నియమించాలి. మౌలిక సదుపాయాలు: అడవిలో అటవీ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. 12. టైగర్ రిజర్వ్ ప్రోత్సాహకాలు: టైగర్ రిజర్వులో పనిచేస్తున్న సిబ్బందికి 30% స్పెషల్ ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రాజెక్ట్ టైగర్ అలవెన్స్ నెలకు 5000కు పెంచాలి. 13. ఫారెస్ట్ స్టేషన్లు: ప్రతి రేంజ్లో ఫారెస్ట్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలి. 14. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్కు వినతి: అతిత్వరలో ఈ దాడులు, అక్రమ పోడు సమస్యపై సమగ్ర నివేదికతో పాటు వినతి పత్రాన్ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ), ఢిల్లీకి పంపిస్తాము అని వాళ్ళు తెలిపారు.

ఈ విలేకరుల సమావేశానికి వివిధ స్వచ్ఛంద సంస్థలు, నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ సొసైటీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ తెలంగాణ ఇండియన్ సొసైటీ ఫర్ సస్టైనబుల్ ఎన్విరాన్మెంట్ అండ్ వైల్డ్ లైఫ్, ప్రకృతి అలాగే పర్యావరణ పరిరక్షణ సమితి, కుంది గ్లోబల్ బయోడైవర్సిటీ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్గానిక్ ఫార్మింగ్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ అసోసియేషన్, సుందర్లాల్ బహుగుణ పర్యావరణ ప్రొటెక్షన్ సొసైటీ, ఎన్విరాన్మెంట్ అండ్ వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ సొసైటీ ,పై స్వచ్ఛంద సంస్థల సభ్యులతోపాటు, దుర్ఘటన జరిగిన క్షేత్రంలోని అటవీ అధికారులు అలాగే ఫారెస్ట్ సిబ్బంది విజయవంతం చేశారు .

